

5

**నేడు మేడారం కు సిఎం**

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక - 169 మంగళవారం 23 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/-

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌ఘడ్ అంగీకారం



**ఛత్తీస్‌గఢ్‌లో ముంపు పరిహారం చెల్లిస్తామని సర్కారు హామీ**

**రాయపూర్‌లో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయిని కలిసిన మంత్రి ఉత్తమ్**

హైదరాబాద్ **సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై తలపెట్టిన సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా సమ్మతి తెలియజేసింది. సోమవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సీనియర్ అధికారులతో కలిసి రాయపూర్‌లో ఛత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి కలుసుకుని సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న అడ్డంకులను మంత్రి ఉత్తమ్ వివరించారు. దాంతో సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసీ) ఇచ్చేందుకు సిద్ధమని ఛత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయి సూత్రప్రాయంగా అంగీకరించారు. **మిగతాది 2లో...**



# దసరా బోనస్

## సింగరేణి కార్మికులకు రూ.819 కోట్లు బోనస్

**-కాంట్రాక్ట్ కార్మికులకు కూడా..**

**జీఎస్టీ నష్టాన్నికేంద్రమే భరించాలి**

**రాష్ట్రం రూ.7వేల కోట్లు నష్టపోతుంది**

**లాభాల వాటా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్ **సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** జీఎస్టీ శ్లాబు రేట్ల కుదింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 7వేల కోట్ల ఆదాయా న్ని కోల్పోతుందనీ, దాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదనీ, .**మిగతాది 2లో...**

## సమస్యలు తీరకుంటే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించండి



**: కేటీఆర్ పిలుపు**

**కేటీఆర్‌ను కలిసిన నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఆర్ఆర్ఆర్ బాధితులు**

**ఆర్ఆర్ఆర్ బాధితులు ఐక్యంగా ఉండాలన్న కేటీఆర్**

**స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరిస్తే సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని వ్యాఖ్య**

హైదరాబాద్ **సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన ఆర్ఆర్ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ఆర్ఆర్ బాధితులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. **మిగతాది 2లో...**

## వారోత్సవాల వేళ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

**ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత హతం?**

**ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్**

**భద్రతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి**

**మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్**

**ఘటనా స్థలం నుంచి ఏకే-47 రైఫిల్ స్వాధీనం**



హైదరాబాద్ **సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. **మిగతా 2లో...**

## కెటిఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

**ఫోన్ ట్యాపింగ్ నిందితుల వాంజ్మూలం ఆధారంగా ఆరోపణలు**



హైదరాబాద్ **సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా పై కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్ దాఖలు చేశారు. బండి సంజయ్ కుమార్ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న ప్రధాన అంశాలు.. తాను చేసిన వ్యాఖ్యలు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఉన్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటు-ంబ సభ్యుల కోసం ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని నిందితులు ఒప్పుకున్నారని అఫిడవిట్‌లో తెలిపారు..**మిగతాది 2లో...**

## ఆక్రమణల తొలగింపులో వెనక్కి తగ్గం

**ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ**

**హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి**



# మరోమారు కుంభవృష్టి

**భారీ వర్షంతో తల్లడిల్లిచన రాజధాని**

**భారీ వర్షంతో రోడ్లపైనిలిచిన వాననీరు -పలుచోట్ల ట్రాఫిక్ ఇబ్బందులు**

హైదరాబాద్ **సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** రాజధాని హైదరాబాద్ నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాలు అలుముకున్నాయి. దీంతో నగరంలో మరోమారు భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత అవి జోరువానగా మారాయి. దీంతో ఎక్కడిక్కడ నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ట్రాఫిక్ చిక్కుల్లో పడ్డారు. నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలతోపాటు- అక్కడక్కడా జోరు వాన కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షాల నేపథ్యంలో ముందస్తు హెచ్చరికలతోపాటు- జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాఫిక్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా వర్షం పడింది. .**మిగతాది 2లో...**





2లో.

## స్వదేశీ ఉత్పత్తులనే విక్రయించండి

- జీఎస్టీ సంస్కరణలు... లేఖను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ
- ఈరోజు నుంచి దేశవ్యాప్తంగా జీఎస్టీ పండుగ మొదలైందని వెల్లడి
- జీఎస్టీ సంస్కరణలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయన్న మోదీ
- ప్రజలు స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న నరేంద్ర మోదీ

# స్వదేశీ ఉత్పత్తులనే విక్రయించండి

## ● జీఎస్టీ సంస్కరణలు... లేఖను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోదీ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జీఎస్టీ సంస్కరణలపై ఒక లేఖను విడుదల చేశారు. ఈరోజు నుంచి దేశవ్యాప్తంగా జీఎస్టీ పండుగ ప్రారంభమైందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ సంస్కరణలు రాబోయే తరాల ప్రజల్లో పొదుపును పెంచుతాయని ఆయన అన్నారు. ఈ సంస్కరణల ద్వారా రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజలు, వ్యాపారులు, ఎంఎస్ఎంఈలతో సహా అన్ని వర్గాల ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతుందని హామీ ఇచ్చారు.జీఎస్టీ సంస్కరణలు ఆర్థిక వృద్ధితో పాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని, ప్రతి రాష్ట్రం యొక్క ప్రగతిని వేగవంతం చేస్తాయని ఆయన వెల్లడించారు. ఆర్థిక వ్యవస్థ సరళీకృతం కావడంతో పాటు వ్యాపార నిర్వహణ సులభతరం అవుతుందని తెలిపారు. తమ ప్రభుత్వ కార్యక్రమాల కారణంగా కొన్నేళ్లలోనే 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు.ఆదాయపు పన్నును రూ. 12 లక్షల వరకు మినహాయించడం, జీఎస్టీ సంస్కరణల వంటి కార్యక్రమాలతో ప్రజలకు ఒక్క ఏడాదిలోనే రూ. 2.50 లక్షల కోట్ల డబ్బు ఆదా కానుందని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు స్థానిక తయారీ రంగాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. దుకాణదారులు స్వదేశీ తయారీ ఉత్పత్తులనే విక్రయించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ప్రజలు కూడా స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రాష్ట్రాలు పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని కల్పించాలని సూచించారు.

## వారోత్సవాల వేళ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

(మొదటి పేజి తరువాయి)

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్ కూడా ఉన్నట్లు బలమైన ప్రచారం జరుగుతోంది.వివరాల్లోకి వెళితే, నారాయణపూర్ జిల్లాలోని అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో ఒకరు కీలక నేత వికల్ప్ అని అధికారులు అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై బస్తర్ ఐజీ సుందర్ రాజ్ స్పందించారు. ఘటనా స్థలం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో పాటు మరికొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన ధృవీకరించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని, ఆపరేషన్ పూర్తయ్యాక మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. పార్టీ వారోత్సవాల సమయంలో కీలక నేత హతమయ్యాడన్న వార్త మావోయిస్టు వర్గాల్లో కలకలం రేపుతోంది.

# కెటిఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర అభివృద్ధిలో కేటీ-ఆర్ పాత్ర గురించి తనకు తెలియదని బండి సంజయ్ పేర్కొన్నారు. కేటీఆర్ తెలంగాణను అత్యంత సంపన్న రాష్ట్రంగా మార్చారన్న పిటిషనర్ వాదనను ఆయన తోసిపుచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అవకతవకలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. 2014 నుండి 2023 నవంబర్ వరకు రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయని, అలాగే పెండింగ్
బిల్లులు కూడా పెరిగాయని ఆయన తెలిపారు. ఈ కేసులో కోర్టు ఇంజంక్షన్ మంజూరు చేస్తే, అది వాక్ స్వాతంత్ర్యానికి భంగం కలిగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడినందుకు తన భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదని ఆయన వాదించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీ-ఆర్ ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తల ఫోన్‌లను ట్యాప్ చేయడానికి ఆదేశించారని బండి సంజయ్ ఆరోపించారు. కేటీ-ఆర్ కోరిన రూ. 10 కోట్లు- చెల్లించాల్సిన అవసరం లేదని బండి సంజయ్ అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలు నిందితుల వాంగ్మూలం, ప్రభుత్వ పబ్లిక్ డాక్యుమెంట్ల ఆధారంగా ఉన్నందున క్షమాపణలు చెప్పడానికి కూడా నిరాకరించారు.

# సమస్యలు తీరకుంటే

## స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించండి

(మొదటి పేజి తరువాయి)

స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తే మీ సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని ఆయన అన్నారు. సమస్యలపై మాట్లాడటానికి తమకు అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. కత్తి వాళ్ల చేతిలో పెట్టి యుద్ధం బీఆర్ఎస్‌ను చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల భూముల్లో నుంచి రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేమీ కాదని అన్నారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్టవంకర్లు తిప్పారని విమర్శించారు.
గతంలో ఓఆర్ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమిని ఇచ్చారని గుర్తు చేశారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయవచ్చని కేటీఆర్ అన్నారు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దామని ఆయన అన్నారు.

# ఆక్రమణల తొలగింపులో వెనక్కి తగ్గం

## ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ

## హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్ **సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా (ఐ÷ూసశ) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు- తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు- వివరించారు. గాజులరామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ-మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ-టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు. అధిక కాలుష్యం వల్ల నగరాల్లోనే వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. భవిష్యత్ అంతా యువతరానిదే కాబట్టి పార్కులు, చెరువుల గురించి జన్ జడ్ ఆలోచించాలని రంగనాథ్ సూచించారు.

# దసరా బోనస్

(మొదటి పేజి తరువాయి)

వచ్చే ఐదేండ్ల వరకు కేంద్రం వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటాలో 34 శాతాన్ని బోనస్‌గా ప్రకటిం చారు. దీనికోసం రూ.819 కోట్లు కేటాయిం చామని వివరిం చారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో సంస్థ మొత్తం నికర లాభాలు రూ. 6,394 కోట్లు కాగా, దానిలో కొత్త ప్రాజెక్టుల కోసం 4,034 కోట్లు కేటాయించామని చెప్పారు. మిగిలిన రూ.2,360 కోట్లు నికర లాభాల్లో 34 శాతం సొమ్మును (రూ.819 కోట్లు) లాభాల వాటా బోనస్‌గా చెల్లిస్తున్నామని చెప్పారు. సంస్థలోని 41 వేల మంది పర్మినెంట్ కార్మికులకు సగటున ఒక్కొక్కరికి రూ. 1,95,610 లక్షలు బోనస్‌గా వస్తుం దనీ, గతేడాదితో పోలిస్తే రూ.8,289 అధికంగా బోనస్ చెల్లిస్తున్నామన్నారు.అలాగే సంస్థలోని 30 వేలమంది కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున బోనస్ ఇస్తామన్నారు. గత ఏడాది వీరికి రూ.5వేలు చొప్పున బోనస్ చెల్లించామని తెలిపారు. తెలంగాణలో గనులన్నీ సింగరేణికే దక్కేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సత్తుపల్లి, కోయగూడెం ఓపెన్ కాస్ట్ బ్లాకులను వేలంపాటలో ప్రయివేటు వ్యక్తులు పొందారనీ, ఇది సింగరేణికి తీవ్ర నష్టాన్ని తెచ్చిపెట్టిందని చెప్పారు. వీటిని కూడా సింగరేణికి కేటాయించాలని కార్మికులు కోరారనీ, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆ ప్రయత్నం చేస్తామన్నారు. ప్రయివేటు సంస్థలతో ధీటుగా సింగరేణి సంస్థ అభివృద్ధి చెందాలనీ, దానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఓపెన్ మార్కెట్లో ఇతరుల కంటే తక్కువ ధరకు బొగ్గు అమ్మే స్థాయికి సంస్థ ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలంపాటలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించాలని సింగరేణికి దిశానిర్దేశం చేశారు. కీలక ఖనిజాన్వేషణ రంగంలో సంస్థ ముందడుగు వేసిందని అభినందించారు. సంస్థ భవిష్యత్ విస్తరణ, అభివృద్ధి కోసం నికర లాభాల్లో రూ. 4,034 కోట్లు కొత్త ప్రాజెక్టుల కోసం కేటాయించామన్నారు. సంస్థ అభివృద్ధికి కార్మికులు, కార్మిక సంఘాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్వాగతోపన్యాసం చేసిన సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో ఒడిశా రాష్ట్రంలో నైని బ్లాకును సాధించామనీ, కీలక ఖనిజాన్వేషణ రంగంలోకి ప్రవేశించామని తెలిపారు. కేంద్రం నిర్వహించే కొత్త బ్లాకుల వేలంలో కొత్త కొత్త బొగ్గు బ్లాకుల్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ 2వేల సంవత్సరం నుంచి లాభాల వాటా బోనస్‌ను కార్మికులకు చెల్లిస్తున్నదని తెలిపారు. ఏటా ఆ శాతం పెరుగుతూ వస్తున్నదని చెప్పారు. కోల్ ఇండియా ప్రకటించే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తామన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, గడ్డం వివేక్ వెంకటస్వామి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాలరావు, షబ్బీర్ అలీ, పార్లమెంటు సభ్యులు పి. బలరాంనాయక్, రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, శ్రీమతి మట్టా రాగమయి, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, గండ్ర సత్యనారాయణ, గడ్డం వినోద్, దానం నాగేందర్, గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ జనక్‌ప్రసాద్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి నరసింహులు, సింగరేణి డైరెక్టర్లు కే వెంకటేశ్వర్లు, ఎం తిరుమలరావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ బి వెంకన్న, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ మరియు మార్కెటింగ్ టి. శ్రీనివాస్, జనరల్ మేనేజర్ పర్సనల్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సమ్మక్క సాగర్ కు ఛత్తీస్‌ఘడ్ అంగీకారం

(మొదటి పేజి తరువాయి)

సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఛత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయి సానుకూల ప్రతిస్పందనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం ప్రాజెక్టు సాధనలో కీలక మలుపు అని మంత్రి ఉత్తమ్ అభివర్ణించారు. ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాస బాధ్యతను పూర్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని వివరిస్తూ ఒక పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఎన్‌ఓసీ అనేది కేంద్ర జల సంఘం ఆమోదం పొందడానికి అవసరమైన చివరి అంతర్రాష్ట్ర అనుమతిగా ఉందన్నారు. ఎన్ఓసి లేకుండా సమ్మక్కసాగర్ ప్రాజెక్టు ముందుకు సాగలేదని ఆయన స్పష్టం చేశారు.
ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి వద్ద పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమ్మక్కసాగర్ బ్యారేజ్ ములుగు జిల్లాలోని తుపాకులగూడెంలో నిర్మాణంలో ఉందని వివరించారు. 83 మీటర్ల పూర్తి రిజర్వాయర్ లెవల్ వద్ద 6.7 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో రూపకల్పన చేయబడిన ఈ ప్రాజెక్టు ఇంద్రావతి సంగమం దిగువన గోదావరి నదిపై ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా బీడు భూములు, ఫ్లోరైడ్ ప్రభావిత జిల్లాలుగా ఉన్న నల్లగొండ, వరంగల్‌లోని ప్రాంతాలకు తాగునీటి, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన జరిగినట్లు ఆయన వివరించారు. తాగునీటి కొరతను మాత్రమే కాకుండా భారీ స్థాయిలో సాగునీటి ప్రయోజనాలను కూడా ఈ ప్రాజెక్టు అందిస్తుందన్నారు.ప్రాజెక్టు ప్రణాళికల ప్రకారం, సమ్మక్కసాగర్ ప్రాజెక్టు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో స్టేజి కింద 1.78 లక్షల హెక్టార్ల ఆయకట్టును స్థిరపరచడమే కాకుండా రామప్ప-పాకాల లింక్ కెనాల్ కింద 12,146 హెక్టార్ల కొత్త ఆయకట్టును సృష్టిస్తుందని వివరించారు. ఈ అదనపు సాగునీటి సామర్థ్యం వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగామ ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైతులు సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న అనిశ్చిత పరిస్థితులకు ఇది శాశ్వతపరిష్కారం అవుతుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

తాగునీటి అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ నల్లగొండ, వరంగల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు అధిక ఫ్లోరైడ్ కారణంగా భూగర్భజల కలుషితం వల్ల చాలా కాలంగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు. భూగర్భజలాలపై ఆధారపడడం తగ్గించడానికి గోదావరి ఆధారిత సురక్షితమైన నీటిని అందించడానికి సమ్మక్కసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదన చేసినట్లు వివరించారు. సాగునీరు, తాగునీటి అవసరాలను ఏకకాలంలో తీర్చడం ద్వారా తెలంగాణలో లక్షలాది మందికి ఈ ప్రాజెక్టు ప్రాణాధారంగా మారుతుందని భావిస్తున్నట్లు వెల్లడించారు. బ్యారేజ్‌తో పాటు ప్రాజెక్టులో విస్తృత సహాయక మౌలిక వసతులు ఉన్నాయి. కమాండ్ ప్రాంతాలకు నీటిని తరలించడానికి యాక్సెస్ ఛానెళ్ళు, గ్రావిటీ కెనాల్స్ ఉండేలా ప్రణాళిక చేశారు. భారీ పరిమాణంలో నీటి ప్రవాహాన్ని నిర్వహించడానికి మూడు పంప్ హౌస్‌లు, డెలివరీ సిస్టమ్ కూడా ఉన్నాయి. దాదాపు 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్ తో ఇది నాలుగు టన్నెల్‌లుగా ఈ ప్రాజెక్టును విభజించారు. ఒక్కోటి 8 మీటర్ల వ్యాసంతో, 182 క్యూసెక్స్ ప్రవాహ సామర్థ్యాన్ని సరఫరా చేస్తుంది. ఈ టన్నెల్‌లు, క్రాస్ డ్రైనేజ్ పనులు, నియంత్రణలు మరియు కాలువలపై రోడ్డు వంతెనలు ప్రాజెక్టు ఇంజనీరింగ్ రూపకల్పనకు వెన్నెముకగా నిలుస్తాయి.

# మరోమారు కుంభవృష్టి

(మొదటి పేజి తరువాయి)

జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, మణికొండ, గచ్చిబౌలి, హై-టె-క్ సిటీ-, నానక్ రామ్ గూడలో జోరువాన కురిసింది. రాం నగర్, అమీర్‌పేట్, ఎర్రగడ్డ, బోరబండ, యూసఫ్‌గూడ, సనత్‌నగర్, మూసాపేట్‌లోనూ వర్షం దంచికొట్టింది. కూకట్‌పల్లి, కేబీహెచ్‌బీ, మియాపూర్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. వాహనదారులు తీవ్ర ఇక్కట్లు- పడ్డారు. పలు చోట్ల మ్యాన్ హోల్స్ పొంగిపొర్లాయి. అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం కురిసింది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, అమీర్‌పేట, ఖైరతాబాద్, ఎల్బీనగర్, పెద్దఅంబర్‌పేట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. ఖైరతాబాద్-రాజ్‌భవన్ రోడ్డులో మోకాలి లోతు నీరు నిలిచి పోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అమీర్‌పేట, పంజాగుట్ట, ఖైరతాబాద్ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీరు నిలిచిన ప్రాంతాల్లో హైడ్రా, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తర ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఉదయం అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడినట్లు- హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి వాయువ్య బంగాళాఖాతం ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో సోమవారం, మంగళవారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారి తెలిపారు. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశామన్నారు. ఈనెల 25న ఉత్తర బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని.. దీని ప్రభావంతో 25, 26 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.తెలంగాణలో మరో రెండురోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఈశాన్య బంగాళాఖాతాన్ని ఆనుకొని ఉన్న మయన్మార్-దక్షిణ బంగ్లాదేశ్ తీర ప్రాంతాల్లోనున్న తమిళనాడును ఆనుకొని ఉన్న దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల వరకు సముద్రమట్టానికి 3.1 నుంచి 5.8 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భూపాలపల్లి, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణశాఖ తెలిపింది. మంగళశారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది.

# దమ్ముంటే బిల్డర్లు...నాయకులు ఆక్రమణలు కూల్చండి

## పేదల ఇల్లను కూల్చి వారిని రోడ్డున పడేస్తారా

## ఇందిరమమ రాజ్యం అంటూ పేదల గూడును కూలుస్తారా

## పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారు జాగ్రత్త

## గాజుల రామారంలో పర్యటించి బాధితులను పరామర్శించిన ఈటెల



మేడ్చల్,హైదరాబాద్ **సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** హైడ్రా అధికారులకు దమ్ముంటే ప్రభుత్వ స్థలంలో బిల్డర్లు, నాయకుల ఆక్రమణలు తొలగించాలని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సవాల్ విసిరారు. హైడ్రా అధికారులు పేదల ఇల్లు కూలగొట్టి వారి జీవితాలతో చెలగాటమాడవద్దని హితవు పలికారు. కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలని రాజ్యాంగం చెప్పిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం పేదల జోలికి రావడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్ రూం ఏమోకానీ.. 40 ఏళ్లుగా ఇక్కడే బతుకుతున్న పేదల ఇళ్లు కూల్చారని ధ్వజమెత్తారు.గాజుల రామారంలో బ్రోకర్లు ఉంటే అరెస్ట్ చేయండి.. డబ్బులు రికవరీ చేయండి... కానీ పెదల జీవితాలతో ఆడుకోవద్దని కోరారు. పేదల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతాపం చూపొద్దని హితవు పలికారు. సోమవారం ఈటెల కూలిన ఇళ్లను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బస్తీలన్నీ కలియ తిరిగి బాధితులతో మాట్లాడి ధైర్య చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే బాధితులకు కరెంటు-, నీళ్లు అందించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల జోలికెళ్లడమేనా అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్నా రూ.2500, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదు కానీ పేదల గూడును మాత్రం చెదరగొడుతున్నారని మండిపడ్డారు. పేదల జోలికి వస్తే మాడి మసి అవుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరి మీదనో కోపంతోని పేదల ఇళ్లను కూల్చవద్దని హితవు పలికారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే కూలగొట్టిన వారికి ఇళ్లు కట్టించి ఇవ్వాలని ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారంలోని ఐదు బస్తీల్లో ఉన్న పేదల ఇళ్లను హైడ్రా కూలగొట్టింది. 300 ఎకరాల ప్రభుత్వ భూమిలో తాతలు, తండ్రులు, ఇప్పుడు పిల్లలు ఉంటు-న్నారని చెప్పుకొచ్చారు. గుట్టలు, పుట్టలు ఉండి మనిషి ఉండే దిక్కులేనప్పుడు రూ. 5 వేలకు ఎకరం ఉన్న దగ్గరి నుంచి వీరు ఇక్కడ ఉంటు-న్నారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా కంకర మిషన్ ఫ్యాక్టరీల్లో పనిచేయడానికి వడ్డెరలు వచ్చారని ఎంపీ ఈటల రాజేందర్ చెప్పుకొచ్చారు.

# తాటికొండలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

## శ్రీ స్వర్ణకవచాలంకృత అవతరంలో దుర్గాదేవి






**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్ 22 (జర్నలిస్ట్ వార్త) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో సోమవారం రోజున శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవములు ఘనంగా ప్రారం భమయ్యాయి. మొదటి రోజు శ్రీ స్వర్ణకవచాలంకృత అవతరంలో దుర్గాదేవి దర్శనమిచ్చారు. ఈ సందర్భం గా అమ్మవారికి పంచామృత అభిషేకం,నిత్య హెూమం, నిత్య పూర్ణాహుతి, కుంకుమార్చన తదితర పూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా కొందరు భక్తులు దీక్ష తీసుకోగా దీక్ష తీసుకున్న భక్తులచే అర్చకుడు మాలా ధారణ చేయించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్య లో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు, భవాని మాల దీక్ష తీసు కున్న సభ్యులు పండుగ రాజేశ్వర్, పండుగ కనకయ్య, పర్శ రాజు, పండుగ రవి,పండుగ సత్తయ్య,పండుగ గణేష్, కుంట రమేష్, శ్రీపతి రాజు, మారపాక నాగరాజు, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చొక్కం రాములు,భక్తులు పండుగ బుచ్చయ్య,నారబోయిన గోపాల్, చల్ల విజేందర్ రెడ్డి, పండగ రాజేందర్,వీరస్వా మి, శ్రీనివాస్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ.

## -గుడిపెల్లి రమేష్ రెడ్డి.



**బయ్యారం/సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని గుడిపెల్లి రమేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం జరిగిన ఎంగిలి పువ్వు బతుకమ్మతో వేడుకలు మొదలై సోమవారం అటుకుల బతుకమ్మ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమిలో జరుపుకున్నారు. సప్పిడి పప్పు,బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు. ఈ సందర్భంగా గుడిపెల్లి లావణ్య మాట్లాడుతూ బతుకమ్మ అంటేనే తెలంగాణ వాసులకు ఓ ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. ప్రపంచంలో ఏడా లేనివిధంగా పూలను పూజించే ఏకైక పండుగ ఒక తెలంగాణలో మాత్రమే కనిపిస్తుందని అన్నారు. ఎంతో విశిష్టత ఉన్న బతుకమ్మ సంబరాలు ఐక్యత స్ఫూర్తిని చాటేలా అన్ని వర్గాల వారు జరుపుకోవాలని,ఈ తొమ్మిది రోజుల పాటు జరిగిన ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని వారు కోరారు. మొదటి రోజు నుండి తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మ వరకు మహిళలు బతుకమ్మ వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడి దాడిపై.. కేసు నమోదు

## -ఎస్ ఐ తిరుపతి

**బయ్యారం/ సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని ఆదివారం బయ్యారం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పై దాడి కేసులో మాజీ సొసైటీ చైర్మన్ మూల మధూకర్ రెడ్డి,వెంకట పతి, తిరుమల చంద్రారెడ్డి, మంద నాగరాజు, వేల్పుల శ్రీనివాస్ పై. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మండలంలో శాంతిభద్రతల దృష్ట్యా సోషల్ మీడియాలో వ్యక్తి గత దూషణలు ఇష్టాను రీతిలో పోస్టులు పెట్టిన వ్యవహరించడం మంచిది కాదని, సోషల్ మీడియా పై పోలీసులు నిఘా పెట్టడం జరిగిందని అనుచితంగా ప్రవర్తిస్తే,ఎంతటి వారినైనా వదిలేదని తెలిపారు.



**టౌన్ అధ్యక్షుడు దాడి పై మండల కాంగ్రెస్ నాయకులు ఖండన .**

ఆదివారం జరిగిన కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడిపై భౌతిక దాడులు చేయడం హేయమైన చర్య మాజి ఎంపిటిసి సనప సోమేష్ , కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్. పార్టీలోనే ఉంటూ, ఇతర పార్టీలకు సహకరించుకుంటూ, స్వంత పార్టీ నేతలను విమర్శలు చేసి ,దాడులు చేసి పైశాచిక ఆనందం పొందాలని చూస్తే ,ఊరుకునేది లేదని తెలిపారు .ఎమ్మెల్యే పేరు ప్రతిష్టలకు భంగం కలిగిస్తున్నారని, ఇలాంటి వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ,లేనియెడల రాబోవు రోజుల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు ప్రమాదంలో కి వెళ్లే అవకాశం ఉందని అన్నారు .ఇలాంటి వారితో మండలంలో అశాంతి నెలకొనే అవకాశం ఉందని,ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కడప సోమేష్ మండల సర్పంచ్ లు ఫోరం అధ్యక్షుడు పోలబోయిన వెంకటేశ్వర్లు ఇతర మాజి గ్రామ సర్పంచులు, నాయకులు తొట్టి అశోక్, పత్తిని రామ్మూర్తి, కోడి అరుణ్ ,గంగావతు గోపాల్,బొల్లి వెంకటకృష్ణ, భూలోత్ కిషన్, మాజీ సర్పంచ్ లు ,తంగేళ్ళపల్లి వీరభద్రం, పూసం రమేష్ ,చింతా ప్రసాద్, చాట్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడిగా మారిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు భరోసా.



**హుజురాబాద్/ సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాట్ల రాజుకి మెరుగైన చికిత్స కోసం స్వయంగా హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రికి తీస్కొని వెళ్లారు. నేటి రోజుల్లో ఇంట్లో సమస్య వచ్చినా పట్టించుకోని వారు ఉంటారు. కానీ ఒక కార్యకర్తకు ఆపద వచ్చినప్పుడు "నేనున్నానంటూ" ధైర్యం నింపి స్వయంగా నిమ్స్ హాస్పటల్ కి తీస్కొనివెళ్లారు . కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మాట్ల రాజు, రెండు కిడ్నీలు పనిచేయక డయాలసిస్ మీద జీవనం కొనసాగిస్తున్నాడు. పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో సమాచారం అందుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు వెంటనే స్పందించారు. కుటుంబ సభ్యులుతో పాటు డాక్టర్లను కలిసి రాజు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం నిమ్స్ వైద్యులను సంప్రదించి, అవసరమైతే కిడ్నీ మార్పిడి చేయాలని కోరారు. వైద్య ఖర్చులకు తన వంతు సహాయం అందిస్తానని, ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని భరోసా ఇచ్చారు.

# సేవకులు మధికారంగా ఉండాలి




**తల్లాడ/సెప్టెంబర్22(జర్నలిస్ట్ వార్త):** సేవకులు మధికారంగా ఉండాలని తల్లాడ మండల టిసిసి సేవకుల సదస్సు రాష్ట్ర కోశాధికారి, దైవజనులు మేకల ప్రసాద్ అన్నారు. సోమవారం మండల అధ్యక్షులు టి .సాల్మన్ రాజ్ అధ్యక్షతన యావే సమాజ ప్రార్థన మందిరంలో ప్రార్థన దేవునికి మహిమకరముగా జరిగిందన్నారు. మండల ఉపాధ్యక్షులు, ఎం. మనోజ్ , ట్రెజరర్, ఆంధ్రప్ప దేవుని వర్తమానమును అందించారు. గౌరవ సలహాదారు, డి. సంతోష్ సేవకులను ఉద్దేశించి సలహాలు ఇచ్చారు. పలువురు సేవకులు దేవుని పాటలతో దేవుని నామమును మహిమ పరిచారు. తదుపరి రాష్ట్ర కోశాధికారి, మేకల. ప్రసాద్ సేవకులను ఉద్దేశించి రానున్న కాలంలో సేవకులు పటిష్టంగా దేవుని పనిని చేయాలని విశ్వాసులకు మాదిరి కరముగా జీవించాలని అనేక మందిని దేవుని రాజ్యము వైపునకు మళ్లించాలని సూచించారు.

# ఉత్తమ మండల అధ్యక్షునిగా ప్రశంస పత్రం

## -శనిగరపు రాజేందర్






**గణపురం/సెప్టెంబర్22 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ వార్షికోత్సవం ఉమ్మడి వరంగల్ జిల్లా తేదీ ఆదివారం రోజున ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మాంకాల యాదగిరి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా డాక్టర్ మధు పాక ఎల్లయ్య రాగా ప్రపంచ మేధావి భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ నినాదాలతో నీలిరంగు జెండాను ఎగురవేసి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వరకు భారీ ర్యాలీ తీసి ఘనంగా నిర్వహించడం జరిగింది అంబేద్కర్ ఆశయ సాధనకు పే బ్యాక్ ది సొసైటీ నినాదంతో అంబేద్కర్ వాదాన్ని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల్లోకి తీసుకెళ్లి రాజ్యాంగంలో రాసిన హక్కులను రిజర్వేషన్లను మహిళా హక్కులను కార్మిక ఉద్యోగ హక్కులను తెలుపుతూ అంబేద్కర్ సంఘాలను అంబేద్కర్ వాదానికి కృషి చేస్తున్న జయశంకర్ భూపాలపల్లి గణపురం మండలం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ శాలువాతో సన్మానించి ఉత్తమ మండల అధ్యక్షుడిగా ప్రశంస పత్రాన్ని అందించడం జరిగింది శనిగరపు రాజేందర్ మాట్లాడుతూ నాకు ఈ అవార్డు అందించిన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బొమ్మల అంబేద్కర్ సలహాదారులు డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రైతు రమేష్ కుమార్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య సీనియర్ నాయకులు కొమ్ముల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

## -అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**భూపాలపల్లి/సెప్టెంబర్22 (జర్నలిస్ట్ వార్త):** ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు నుండి సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకుని 42 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కారంలో జాప్యం చేయొద్దని, దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రతి దరఖాస్తు పరిష్కార స్వభావాన్ని పిర్యాదుదారునికి తెలియ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారులను సన్మానించిన స్పాట్ బిల్ కార్మికులు

## స్పాట్ బిల్ కార్మికులకష్టానికి ఫలితమే గుర్తింపు








**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్22 (జర్నలిస్ట్ వార్త) :** డివిజన్ కేంద్రంలోని ఈఆర్ఓ కార్యాలయంలో ఏర్పా టు చేసిన సమీక్ష సమావేశంలో దశాబ్దాలుగా ఎలాంటి గుర్తింపు లేకుండా ఇంటింటికీ తిరుగుతూ విద్యుత్ మీటర్ రీడింగ్ నమోదు చేసి బిల్లులు పంచే కార్మికుల ను యాజమాన్యం గుర్తించి టిజిఎన్పిడిసిఎల్ సిఎండి కర్ణాటి వరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో స్పాట్ బిల్ కార్మికుల కష్టాన్ని ప్రతిఫలంగా వీరికి పూర్తినెల రోజులు పనిదినా లు ఇప్పిచ్చినందుకు గాను సహకరించిన ఉన్నత అధికారులను, ఉద్యోగ సంఘాల నాయకులను స్పాట్ బిల్ కార్మికులు శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతను తెలియజేశారు. స్టేషన్ ఘనపూర్ సోమవా రం పట్టణ కేంద్రంలోని టిజిఎన్పిడిసిఎల్ సహాయ గణాంక అధికారి (ఈఆర్ఓ) కార్యాలయంలో జిల్లా ఎస్ఏఓ ఎ జయరాజ్, డిఈ ఆపరేషన్ ఘనపూర్ వై రాంబాబు సంయుక్తంగా నిర్వహించిన సమీక్షా సమా వేశంలో డివిజన్ పరిధిలోని అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో పాటు స్పాట్ బిల్ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ఏఓ ఎ జయరాజ్, స్టేషన్ ఘనపూర్ డిఈ వై రాంబాబు, ఎఏఓ ఘనపూర్, పాల కుర్తి రమేష్, ఏడిఈ ఘనపూర్,పాలకుర్తి పి రణధీర్ రెడ్డి, శ్రీనివాస్,327యూనియన్ డివిజన్ కార్యదర్శి, సీనియర్ వర్కింగ్ ప్రసిడెంట్ బి రాజ్ కుమార్, ఎండి ఫయాజ్,స్పాట్బిల్ (పిఎ) ప్రసాద్,(ఏఈ) టెక్నీకల్ ఎం శ్వేతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఘనపూర్ డిఈ రాంబాబు మాట్లాడుతూ గుర్తింపు అంటే గుర్తించడం కాదని, గుర్తింపు తర్వాత చేసే పనిని బట్టి ఉంటుందని,ఇప్పటి నుండి రెట్టింపు ఉత్సాహంతో కష్టపడి పనిచేయాలని కోరారు. నెల మొదటి తేదీనుండి 17వరకు మీటర్ రీడింగ్ ముగించు కొని,18తారీకు నుండి నెల చివరి తేదీవరకు సంభంధి త ఏఈలు సూచించిన పనులు బాధ్యతతో పూర్తి చేయాలన్నారు. స్పాట్ బిల్ రీడర్లు మీటర్ రీడింగులో ఆరితేరినవారని మంచి అనుభవంతో ఉంటారని, మీటర్ నాడి తెలిసిన వారని,అదేఅనుభవంతో మీటర్ల ను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు ఉన్నా అధికారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని, మీటర్లు ఇంటిలోపలఉండి మీటర్ రీడింగ్ తీయడానికి ఇబ్బందిఉన్నవి బయటకు మార్చుట,ఎక్కువ ఎత్తులో ఉండి రీడింగ్ అవుపడనివి కిందికి భిగించుట, ఎక్కువ బకాయిలు ఉన్న సర్వీసులు గుర్తించి సిబ్బంది దృష్టికి తేవడం లాంటివి నిబద్ధతో పనిచేయాలని కోరారు. విద్యుత్ వినియోగదారులు బిల్లులుబకాయిలు లేకుం డా సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు, సబ్ ఇంజనీర్లు జేఏఓ నాగేందర్, జనార్ధన్, అర్చన,మోహన్,ఆర్టిజన్ సరిత,రమ్య,స్పాట్ బిల్ రీడర్లు యార కుమార్, చింత శ్రీను, రాకేష్, అలెక్స్, ఉబ్బని అనిల్, కృష్ణ, ప్రమోద్, నాగరాజు, వినోద్, సంతోష్,పాశం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో స్కూల్స్ నడిపే యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం

## జిల్లా అధ్యక్షులు కొరకొప్పు రామారావు డిమాండ్



**ఖమ్మంబ్యూరో/సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన దసరా సెలవులు ఇవ్వని ప్రైవేట్ స్కూల్స్ మీద చర్యలు తీసుకోవాలని కోరుతూ,సోమవారం గ్రీవెన్స్ డే లో 30 ప్రైవేట్ స్కూల్స్ మీద కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ,జిల్లా అధికారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ, మేము ఇచ్చిన దరఖాస్తు ను జిల్లా అధికారి పరిశీలించి 30 స్కూల్స్ యాజమాన్యాల కు నోటీస్ లు ఇవ్వడంతోపాటు గట్టి హెచ్చరీకలు ఇవ్వాలని సంబంధిత విద్యాశాఖ అధికారులకు సూచించారు.అంతేకాకుండా, రేపటి నుంచి ఖమ్మం పట్టణ ప్రాంతంలో అన్ని స్కూల్స్ ను తనిఖీ చేసి ,ఎవరైనా రహస్యంగా స్కూల్స్ అయితే లక్ష రూపాయలు జరిమాన వేయాలని సంబంధిత విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు సూచించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపే బతుకమ్మ వేడుకలు సందర్భంగా ప్రైవేటు ,ప్రభుత్వ విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చిన నేపథ్యంలో ,దసరా సెలవులను అన్ని ప్రైవేట్ స్కూల్స్ కచ్చితంగా పాటించాలని, ఇది విద్యాశాఖ కమిషనర్ ఆర్డర్ అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీ.పీ.టి ఎఫ్ జిల్లా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, అన్వేష్ , డేవిడ్ , చౌహాన్ చౌదరి, సత్యం ,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు...





**సత్తుపల్లి/సెప్టెంబర్22(జర్నలిస్ట్ వార్త):**
సత్తుపల్లి లో ని స్థానిక గుడిపాడు రోడ్ నందు గల త్రివేణి పాఠశాలలో సోమవారం తెలంగాణ సాంప్రదాయ పండుగ బతుకమ్మ , దసరా పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిలు రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి అలంకరించినారు. తరువాత బతుకమ్మ ఆటపాటలతో బతుకమ్మల చుట్టూ విద్యార్థినులు, ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. తర్వాత బతుకమ్మ, దసరా పండగల విశిష్టతను తెలియజేస్తూ పండగ వాతావరణం ల నిర్వహించారు. బతుకమ్మలను దగ్గరలోని చెరువులోనికి సాగనంపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సరిత తన సందేశంలో ముందుగా బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ పండగ బతుకమ్మ తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ నిర్వహించే విధానాన్ని తెలిపారు. దసరా విజయదశమి అందరు జీవితాలలో సుఖసంతోషాలు నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపాల్ సరిత క్యాంపస్ ఇంచార్జ్ వంశీ, హైస్కూల్ ఇన్చార్జ్ పవన్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీ పద్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ ఓ మురళీకృష్ణ విద్యార్థిని విద్యార్థులకు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

# బాదితకుటుంబానికి అంబేద్కర్ సంఘం ఆర్థిక సహాయం



**రాయపర్తి/సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలో అంబేద్కర్ నగర్లో ఇటీవల అయిత ఉప్పలయ్య అనారోగ్యంతో మృతిచెందగా అంబేద్కర్ సంఘం జై భీమ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి అండగా నిలిచిన ఆ కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వాది అయిత సారయ్య, మాజీ ఎంపిటిసి అయితే రామచందర్, దళితరత్న అయిత మల్లేష్, ఎరగాల బాబు, అయిత మారుతి, అయిత రాజు, అయిత రమేష్ బాబు,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐత రాజు మాదిగ, మండల సీనియర్ నాయకులు ఐత కుమారస్వామి, అయిత యాకుబ్, గాడిపెల్లి రవి, అయిత శ్రీనివాస్, ఐత మధు, తాటికాల ఎల్లయ్య సమ్మయ్య, అయిత కుమార్, మంద యాకయ్య, అయిత లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

--------

# కొబ్బరి బోండాల లారీ బోల్తా

సూర్యాపేట్ **సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** సూర్యాపేటమండలం రాయన్నగూడ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు కొబ్బరిబోండాల లోడుతో వెళ్తున్న లారీ జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో రోడ్డుపై కొబ్బరిబోండాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానికులు, చుట్టు-పక్కల గ్రామాల ప్రజలు కొబ్బరి బోండాల కోసం ఎగబడ్డారు. బస్తాలు, సంచుల్లో అందినకాడికి ఎత్తుకెళ్లారు. అటు-గా రోడ్డుపై కార్లలో వెళ్తున్న వారు కూడా కొబ్బరికాయలు తీసుకెళ్లారు. దీంతో సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని లారీ డ్రైవర్ వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో లారీని తీసి రోడ్డు క్లియర్ చేశారు.

# పిడుగు పడి గేదే మృతి



**రాయపర్తి/సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**
పిడుగు పడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలో సోమవారం చోటు చేసుకుంది.మండలంలోని బందన పల్లి గ్రామానికి చెందిన డెక్క బొందయ్య ఆదివారం తన కు ఉన్న గేదె ను ఆరు బయట కట్టి వేసాడు. ఆదివారం రాత్రి ఉరుములు మెరుపులతో కూడిన కురిసిన అకాల వర్షానికి పిడుగు పడి ఇంటి ఆరుబయట కట్టేసిన గేదె అక్కడికక్కడే మృతి చెందింది.గేదె విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బొందయ్య కోరారు.

# స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి/సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** చదువుకున స్నేహితురాలి తండ్రి అనారోగ్యంతో మృతి చెందడంతో కలిసి చదువుకున్న పదవ తరగతి మిత్రులు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు.వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2005 - 2006 విద్యా సంవత్సరంలో చదువుకున్న 10వ తరగతి విద్యార్థులులో ఐత అనిత తండ్రి ఉప్పలయ్య ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందాడు.విషయం తెలుసుకున్న 10వ తరగతి మిత్రులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి 11 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. చిన్ననాటి నుండి కలిసి చదువుకున్న మిత్రుల్లో ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన అందరం కలిసి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పరమేశ్వర్, ఐత రాజేష్, ఐత రాజు, ఉండాది సురేష్, మహేశ్వరి, అనిత, సంబరాజు, విష్ణు, వీరన్న, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం




**రాయపర్తి/సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మైలారం గ్రామంలో గత 3 సంవత్సరాలుగా బడి వాడ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.సోమవారం అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు అనంతరం ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు.తొమ్మిది రోజులు అమ్మవారు రోజుకు అలంకరణతో ప్రత్యేక ఆకర్షణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మొదటిరోజు సోమవారం అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# రేకుల షెడ్ నిర్మాణానికి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం

**రాయపర్తి/ సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**మండలంలోని మైలారం గ్రామంలోని బడివాడ యూత్ కమిటీ వినతి మేరకు దుర్గామాత, వినాయక మండపాల శాశ్వత రేకుల షెడ్ నిర్మాణానికి సోమవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 30000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.

# మైనర్ బాలిక ప్రసవం... ఆపై శిశువు అమ్మకానికి యత్నం



**ఖమ్మం బ్యూరో/సెప్టెంబర్ 22 (జర్నలిస్ట్ వార్త):** మానవత్వాన్ని మరిచి పసికందును అమ్మకానికి పెట్టిన అమానవీయ ఘటన ఖమ్మం జిల్లాలో వెలుగులోకి వచ్చింది. మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లాకు చెందిన ఓ బాలిక (17) ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రసవించింది. ఆసుపత్రిలోని ఓ నర్సు సాయంతో శిశువును అక్రమంగా విక్రయించడానికి యత్నించగా సమాచారం అందుకున్న వైద్యారోగ్య శాఖ అధికారులు విచారణ చేపట్టారు. బాలిక గర్భం దాల్చడానికి కారణమైన అంజి (21) అనే యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం: జిల్లా ఎస్పీ



**భూపాలపల్లి/సెప్టెంబర్22 (జర్నలిస్ట్ వార్త):**
భూపాలపల్లి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ ప్రజల నుండి మొత్తం 12 వినతిపత్రాలను స్వీకరించారు.ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా పరిశీలించిన ఎస్పీ , సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి తక్షణ చర్యలు చేపట్టేలా సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రతి సమస్యపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని, ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా కట్టుబడి ఉంటామని,పారదర్శకతతో పనిచేయడం పోలీసు విభాగం ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చడంలో పోలీసు విభాగం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎస్పీ భరోసా ఇచ్చారు.

# లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

## మాలోత్ రాందాస్ నాయక్



**వైరా/సెప్టెంబర్22 (జర్నలిస్ట్ వార్త):** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో పేద ప్రజల సంక్షేమం కోసం వారి యొక్క అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తుంటే వాటన్నిటిని ఈ నియోజకవర్గాల్లో పరిపుష్టగా అమలుపరుస్తూ నియోజకవర్గ అభివృద్ధిని ప్రజల అవసరాల నిమిత్తం అభివృద్ధి పదాలలో నడుస్తుందాన్నారు. ప్రజల అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంలో మీ అందరి సహకారంతో నేను ఈరోజు మీ అందరికీ సేవ చేసే భాగ్యం నాకు కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదునూరి సీతారాములు, కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, దాసరి దానియేలు, దెబ్బల సౌజన్య, బోళ్ళ గంగారావు, మట్టూరి వెంకటేశ్వరరావు, మచ్చ బుజ్జి, పమ్మి అశోక్, దర్నా రాశేఖర్, జవ్వాజి నాగరాజు, తెళ్ళూరి వీరయ్య, జయరాజు, నాగనబోయిన కృష్ణ, తోటకూర గోపి తదితర పాల్గొన్నారు.

# కల్లూరు లో టీటీడీ ఫంక్షన్ హాల్ పునః ప్రారంభం

## -రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.



**కల్లూరు/ సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**దపట్టణం మెయిన్ రోడ్డు లోగల టీటీడీ కళ్యాణ మండపం మరమ్మత్తులు అనంతరం సోమవారం ఫంక్షన్ హాల్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పునఃప్రారంభించారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ
టీటీడీ ఫంక్షన్ హాల్ లో సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు సాధారణ బడ్జెట్ లో మంచి చక్కని వివాహాలు,ఫంక్షన్ లు చేసుకోవటానికి విలుగా ఈ టీటీడీ ఫంక్షన్ హాల్ అందుబాటులో ఉన్నది అని ప్రజలకు తెలిపారు. పట్టణ టీటీడీ ఫంక్షన్ హాల్ నూతనంగా బాధ్యత లు నిర్వహిస్తున్న కల్లూరు పట్టణ వాసులు ఏనుముల రాము యాదవ్,రుక్మిణి యాదవ్ ల కి వారు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ జిల్లా కమిటీ ఫోరం ఉపాధ్యక్షురాలు భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహ రావు, మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు,అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్,పెద్దబోయిన శ్రీనివాస్ రావు,కెవిఆర్,వంశీనాయక్,కల్లూరు పట్టణ,మండలంకాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ పండుగ



**సత్తుపల్లి/సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**
తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో రోజువారీ పేర్లు: ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానే బియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ, మరియు చివరి రోజున దుర్గాష్టమి, లేదా బతుకమ్మల ఉయ్యాలబొమ్మ. ఈ పేర్లు ఆ రోజు అందించే నైవేద్యం, బతుకమ్మ రూపం, మరియు ప్రకృతిలో వచ్చే మార్పులను బట్టి ఏర్పడతాయి.
**తొమ్మిది రోజుల బతుకమ్మ పేర్లు:**ఎంగిలిపూల బతుకమ్మ: మొదటి రోజు, పూలను సేకరించి, వాటిని వాడిపోకుండా నీటిలో తడిపి ఉంచుతారు.అటుకుల బతుకమ్మ: రెండవ రోజు, ఈ బతుకమ్మకు నైవేద్యంగా అటుకులు సమర్పిస్తారు.ముద్దపప్పు బతుకమ్మ సోమవారం ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు.నానే బియ్యం బతుకమ్మ: నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లంతో నైవేద్యం చేస్తారు.
అట్ల బతుకమ్మ: ఈ రోజు అట్లను నైవేద్యంగా సమర్పించడం ఒక విశిష్ట ఆచారం.అలిగిన బతుకమ్మ: ఈ రోజు బతుకమ్మతో దేవుడికి అలిగినట్టు నటిస్తారు. ఇది ఒక భక్తి ప్రదర్శన.వేపకాయల బతుకమ్మ: పండుగ మధ్యలో, వేపకాయలను పూలతో కలిపి బతుకమ్మను అలంకరిస్తారు.వెన్నముద్దల బతుకమ్మ: ఈ రోజు వెన్నతో తయారు చేసిన నైవేద్యాలను సమర్పిస్తారు.బతుకమ్మల ఉయ్యాలబొమ్మ: చివరి రోజు, దుర్గాష్టమి లేదా బతుకమ్మలను ఉయ్యాలలో వేసి ఆటపట్టిస్తారు. బతుకమ్మ పండుగకు తొమ్మిది రోజులు ప్రత్యేకంగా పేర్లు ఉండడం వెనుక ప్రకృతి, ఆచారం, జీవన సాంప్రదాయం, ఆరోగ్యం వంటి విశిష్టార్థాలు ఉన్నాయి.

# నేడు మేడారం కు సిఎం

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క



**ములుగు/ సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించుకున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ- చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఒ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు- చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అధికారులు, స్థానిక నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్శన రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడారం జాతర భక్తులకు కీలకంగా మారనుంది.

# బంగారం ధరలు మరింత ప్రియం

## వరుసగా పెరుగుతున్న ధరలతో బెంబేలు

న్యూఢిల్లీ/ **సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** బంగారు ధరలు మాత్రం పైపైకి వెళ్లిపోతున్నాయి. ధరలు తగ్గితే కొందామనుకుంటున్న గోల్డ్ ప్రియులకు రోజురోజుకు ధరలు షాకిస్తున్నాయి. రికార్డ్ స్థాయిలో ధరలు దూసుకుపోతున్నాయి. దీంతో పసిడి ప్రియులకు బంగారం కొనడం కలగానే మారిపోయేలా ఉంది. సోమవారం తులం గోల్డ్ ధరపై రూ.430 పెరిగింది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరిగింది. దీంతో బంగారం ప్రియులు వామ్మో.. అంటూ గుండె మీద చేయి వేసుకుంటున్నారు. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.430 పెరగడంతో రూ.1, 12, 580 దగ్గర అమ్ముడవుతోంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.400 పెరగడంతో రూ.1, 03, 200 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.330 పెరగడంతో రూ.84,440 దగ్గర అమ్ముడవుతుంది. ఇక కిలో వెండిపై రూ.3,000 పెరగడంతో రికార్డ్ స్థాయిలో రూ. 1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక చెన్నైలో రూ. 1,48,000 అమ్ముడవుతుండగా.. ముంబై, ఢిల్లీ, బెంగళూరులో మాత్రం రూ.1,38, 000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# జిఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

## అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరణ

## భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు




భువనగిరి,/ **సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):** జీఎస్టీలో తీసుకువచ్చిన సంస్కరణలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మోడీ సాహసోపేత నిర్ణయానికి ఇది నిదర్శనమన్నారు. దీంతో పేదలకు గణనీయంగా భారం తగ్గగలదని అన్నారు. జీఎస్టీ సంస్కరణలను అమలు చేసినందుకు కృతజ్ఞతగా భువనగిరి పట్టణంలోని వర్తకులు స్థానిక గంజి మార్కెట్ యార్డులో ప్రధాని మోదీకి కృతజ్ఞతగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టిన ఏ దేశంలోనూ ఆ ప్రభుత్వం రెండోసారి అధికారంలో లేదని, ప్రజా ఆమోదయోగ్యంగా జీఎస్టీని అమలు చేసిన మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన విషయాన్ని రామచందర్‌రావు గుర్తు చేశారు. పన్నులు తగ్గించడం ద్వారా ఉత్పత్తులు పెరగడంతోపాటు- సామాన్య ప్రజలకు భారం తగ్గుతుందని తద్వారా కొనుగోలు శక్తి పెరిగి ఎక్కువ స్థాయిలో పన్నులు వసూలు అవుతాయని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము కొనుగోలు చేసిన వస్తువులకు రసీదు తీసుకోవాలని అప్పుడే బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించిన వారమవుతామన్నారు. స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అనారోగ్యంతో బాధపడుతూ 'మరణ వాంగ్మూలం' పేరుతో బహిరంగ లేఖ రాసిన మాజీ డీఎస్పీ దొనకొండ నళినిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సోమవారం సాయంత్రం పరామర్శించారు. భువనగిరిలోని ఆమె నివాసానికి వెళ్లారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు వేముల అశోక్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, డాక్టర్ బూర నరసయ్య గౌడ్, పీఎస్ రవీందర్, ఊట్కూరి అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు మరో ముగ్గురు సభ్యులు

హైదరాబాద్,సెప్టెంబర్ 22(ఆర్ఎన్ఎ): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్తగా మరో ముగ్గురు సభ్యులు నియమితులయ్యారు. సి.చంద్రకాంత్ రెడ్డి, ఐపీఎస్ అధికారి విశ్వప్రసాద్, ప్రొఫెసర్ ఎల్.బి లక్ష్మీకాంత్ రాథోడ్‌లను టీజీపీఎస్సీ నూతన సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపినట్లు- సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముగ్గురు సభ్యులు ఆరేళ్ల పాటు- ఈ పదవిలో కొనసాగుతారని తెలిపారు.

# జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, అటవీ భూముల కేటాయింపు, కోర్టు కేసులు పరిష్కార ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చెయ్యాలి

## -రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు



**భూపాలపల్లి/సెప్టెంబర్22 (జర్నలిస్ట్ వార్త):**జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, అటవీ భూముల కేటాయింపు, కోర్టు కేసులు పరిష్కార ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చెయ్యాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జరిచేసినట్లు తెలిపారు. సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సిఎస్ రామకృష్ణా రావు, ఆర్ అండ్ బి కార్యదర్శి వికాస్ రాజ్ లతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పనులు వేగవంతం చేయుటపై ముఖ్యమంత్రి పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తికావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు.
టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు.భూములు కోల్పోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం చేశారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 130 హెక్టార్లలో భూమి అవసరం ఉందని, దానిలో 117.97 సేకరణ పూర్తి అయిందని, పెండింగ్ ఉన్న 12.3 హెక్టార్లు భూ సమస్య ఉందని, ఇందులో 7.79 హెక్టార్ల భూమి కోర్టు కేసుల్లో ఉందని, మిగిలిన 6.02 హెక్టార్ల భూమికి టైటిల్ సమస్యలు ఉన్నందున, నిధులు డిపాజిట్ చేసి భూ సేకరణ పూర్తి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్ అండ్ బి డిఈ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం అర్ధరాత్రి నుంచి మంచినీళ్లు సరఫరా నిలిపివేత.

**మిషన్ భగీరథ కార్మికుల మెరుపు సమ్మె.**

**ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 21 మండలాల్లో మంచినీటి సరఫరా బంద్.**

**జేసీతో విఫలమైన చర్చలు.**

**సమ్మెలో పాల్గొన్న జేఏసీ నాయకులు, కార్మికులు.**

**తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్.**




**ఖమ్మంబ్యూరో/సెప్టెంబర్22 (జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గల 21 మండలాల్లో మిషన్ భగీరథ కార్మికులు ఆదివారం అర్ధరాత్రి నుంచి సమ్మెకు పిలుపునిచ్చి సమ్మెలో పాల్గొన్నారు. గత మూడు నెలల వేతనాల చెల్లింపు విషయమై భగీరథ కార్మిక జేఏసీ నాయకులతో జేసీ శ్రీనివాసరెడ్డి ఆదివారం చర్చలకు పిలిచారు. కాగా చర్చల్లో ప్రధానంగా జూన్ నెలకు సంబంధించిన వేతనం మాత్రమే చెల్లింపు జరిగేలా చూస్తానని ఆయన కార్మిక సంఘం నాయకులకు తెలిపారు. ఈ చర్చల్లో ప్రధానంగా తమకు జూన్ నుంచి ఆగస్టు వరకు వేతనాలు అందిస్తేనే తమ ఆందోళన విరమిస్తామని కార్మిక జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. మూడు నెలల వేతనం అందించే విషయమై జేసీ తమకు స్పష్ట మైన హామీ ఇవ్వక పోవడంతో ఈ చర్చలు విఫలమైనట్లు వారు వివరించారు. గత ఆగస్టు 23న పెండింగ్ వేతనాల విషయమై తాము జిల్లా వ్యాప్తంగా ధర్నా చేయగా వైరా రిజర్వా యిర్ వద్ద జరిగిన చర్చల్లో సెప్టెంబరు 7లోగా రెండు నెలల వేతనాలు అందిస్తామని తమతో జరిపి చర్చల్లో భగీరథ చీఫ్ ఇంజనీర్, ఎస్ఈ, ఎల్%డ%టి కంపెనీ మేనేజర్లు హామీ ఇచ్చారని కాని నేటి వరకు అది అమలు జరగలేద న్నారు. గత్యరంలేని పరిస్థితుల్లో తాము జిల్లా వ్యాప్తంగా జేఏసీ తరుపున ఆదివారం అర్ధరాత్రి నుంచి తమ విధులను బహిష్కరించి సమ్మెబాట పట్టనట్లు వారు స్పష్టం చేశారు. దీంతో జిల్లాలో గల 21 మండలాల్లో మిషన్ భగీరథ మంచినీటి సరఫరా నిలిచిపోయింది.
మిషన్ భగీరథ కార్మికులు ఆదివారం అర్ధరాత్రి నుంచి విధులను బహిష్కరించిన కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతి నెల 5వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని, ఈపీఎఫ్, ఈఎస్ఐ ఐదు సంవత్సరాల బోనస్ అందించాలని డిమాండ్ చేశారు, కార్మి కులకు ప్రభుత్వం తరపున అందిస్తున్న విధంగా వేతనాలు అందిచాలని తదితర సమస్య ప్రభుత్వం పరిష్కారించాలని కోరుతూ తాము ఆందోళన చేయాల్సి వస్తుందని జేఏసీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మద్దెల రవి, యాకూబ్ అలీ, అన్నం వెంకయ్య, పాపగంటి రాంబాబు, వేల్పుల అనంత రాములు, అనుబోతు బాలకృష్ణ, షేక్ కాజాఫీర్, రాజబాబు, గొడ్ల నరసింహారావు, పరస రవి, తిరుపతిరావు,నాగేశ్వరరావు, ఉపేందర్, వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి - వర్ధన్నపేట మండల ఎంపీడీవో వెంకటరమణ




**వర్ధన్నపేట/ సెప్టెంబర్ 22(జర్నలిస్ట్ వార్త):**
విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాలలో ముందుండాలని వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ గారు అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు వర్ధన్నపేట మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ వర్ధన్నపేట మండల కార్యదర్శి ఇస్లావత్ కళ్యాణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి ఎంపీడీవో వెంకటరమణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థినిలు ఝాన్సీ లక్ష్మీబాయి లాగా చాకలి ఐలమ్మ లాగా ధైర్య సాహసాలను కలిగి ఉండాలని అన్నారు అదేవిధంగా విద్యార్థులు ఒక భగత్ సింగ్ ను అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస అవకుండా సక్రమమైన మార్గంలో చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు అదేవిధంగా విద్యార్థులు తమ లక్ష్యాలను నెరవేర్చడం కోసం చదువును అశ్రద్ధ చేయకుండా క్రమశిక్షణతో తల్లిదండ్రుల పేరును నిలబెట్టాలని అన్నారు తెలంగాణ ఉద్యమానికి ప్రత్యేక అయినటువంటి బతుకమ్మను తెలంగాణ రాష్ట్ర పండుగగా జరుపుకోవడం చాలా గర్వనీయమైన అంశమని అన్నారు ఆనాడు మహిళలు ఎన్నో ఇబ్బందుల పడి తీరొక్కపువ్వును తెచ్చి పేర్చుకొని బతుకమ్మ ఆటతో సంబర పడే వారని అన్నారు అదేవిధంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు రోజులపాటు మహిళలందరూ జరుపుకునే పండుగ ఈ బతుకమ్మ అని అన్నారు తీరొక్క పూలతో రంగురంగుల పూలు పేర్చి బతుకమ్మగా ఏర్పాటు చేసుకొని తొమ్మిది రోజులపాటు తమ బాధలను మర్చిపోయి సంతోషంగా ఉండాలని అన్నారు ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళలపై రాక్షసాకృత్యాలు చేసినటువంటి రజాకార్లు జమీందారులు భూస్వాములు పెత్తందారులు వీళ్ళందర్నీ తరిమి కొట్టే విధంగా మహిళలోకమంతా రగిలే ఒక అగ్ని జ్వాల లాగా ఎగిసిపడి తీరొక్కపూలు తెచ్చి ఆటలాడుతు నైజాం సర్కార్ను గడగడలాడించి మహిళలంతా ఆ పోరాటం వలన విముక్తి చెందారు అట్లాంటి పోరాటం నుండి ఏర్పడ్డది మన బతుకమ్మని అన్నారు ఇప్పటికైనా మహిళలు విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సూపర్డెంట్ జూనియర్ అసిస్టెంట్లు ఎంఈఓ ఆఫీస్ ఉపాధ్యాయులు కళాశాల అధ్యాపకులు ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సమీర్ అమీర్ జస్వంత్ అక్షయ మానస శిరీష తదితరులు పాల్గొన్నారు.